ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి
క్యాబినెట్ 249 సెం మీ వరకు సెం. మీ 18 4-00
కంబాట్లు 250 సెం మీ 12 నెలలకు 3-00
కంపెనీ, బిందెలు, కార్డు నోటీసులు 5-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం మీ. రు 4-00
ప్యానల్స్: క్యాబినెట్ రు 30/-
కంబాట్లు 120 ప్యానల్స్-12 నెలలు రు 25/-
(సర్చార్జి 10% అదనం)
వివరాలకు:- అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

112763

ఆంధ్రభూమి చందాలు

	స్థానిక పేజీలు	పోస్టు ద్వారా	సముద్ర ద్వారా
ఒక నెలకు	5-00	5-65	6-40
మూడు నెలలకు	14-88	16-90	19-00
అర సంవత్సరానికి	29-76	33-76	38-00
సంవత్సరానికి	59-52	67-00	75-50

వివరాలకు:- సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం ప్ర)

సంపుటి: 13 సంచిక 11 * సికిందరాబాద్ 11—10—1972 బుధవారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

ఉత్పత్తి, పంపిణీ లక్ష్యాలకు అనుగుణంగా ప్రైవేట్ రంగంపై అదుపు

ఆర్థిక విధానంపై తీర్మానానికి ఎ.ఐ.సి.సి. ఏకగ్రీవ ఆమోదం

మంత్రుల మధ్య అభిప్రాయ భేదాలు లేవని ప్రధాని ఇందిరాగాంధీ స్పష్టీకరణ

ఇందుబాదానగర్, అక్టోబర్ 10 (పి.టి.ఐ. యు ఎన్.ఐ)

ఆశించిన ప్రాధాన్యక్రమంలో ఉత్పత్తి కొనసాగడానికి, సమాజ ప్రయోజనాలకు అనుగుణమైన విధంగా క్రమబద్ధమైన పంపిణీ జరగడానికి ప్రైవేట్ రంగంపై కంట్రోళ్ళను పటిష్టం చేసేటట్టు సవరించిన ఆర్థిక తీర్మానాన్ని ఎ.ఐ.సి.సి. నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

1969 పారిశ్రామిక తీర్మానాన్నిమార్చు వేయరాదని ఎ.ఐ.సి.సి. కార్యవర్గం 11 గంటల సుదీర్ఘ చర్చల అనంతరం తీర్మానాన్ని ఆమోదించి ఎ.ఐ.సి.సి. సభలో జాతీయ గీతాలాపనతో సమాప్తమైనది.

స్వతంత్ర ఆదాయపన్నుకు మౌలిక పరిశ్రమల్ని శీఘ్రగతిని విస్తరించడం అత్యంత ఆవశ్యకమనీ, ఈ తీర్మానంలో స్పష్టం చేశారు.

1956 పారిశ్రామిక తీర్మానంలో మార్పు చేయవలసిన అవసరం లేదనీ తీర్మాన ప్రతిపాదనలయిన ప్లానింగ్ మంత్రి శ్రీ డి.పి. ధార్ అభిప్రాయపడగా తీర్మానం ఉపసంహరణ జరిగితే, అవసరమైతే మార్పులు చేసుకోవచ్చునని పారిశ్రామిక అభివృద్ధిమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అన్నారు.

ఉభయ మంత్రులు వేర్వేరు దోరణిలో అభిప్రాయాలను వ్యక్తం చేయడం మంత్రివర్గంలో విభేదాలు క్రిందకొందరు అవగాహన చేసుకోవడాన్ని గమనించి, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ మంత్రులమధ్య ఈ విషయంలో ఎటి అభిప్రాయ భేదాలు లేవని స్పష్టంచేశారు.

పామింగ్ మంత్రి శ్రీ ధార్ తమ వివరణలో ఉమ్మడి రంగాన్ని గురించి ప్రస్తావించలేదు. శ్రీ సుబ్రహ్మణ్యం పట్టుకు ప్రైవేట్ రంగాన్ని క్రమశిక్షణలోకి తీసుకురావడం అత్యంత అవసరం అంటూ "ఉమ్మడి రంగం అనే మాట వాడటం ఇష్టం లేకపోతే ఇతర పదాలు వాడండి కానీ ప్రైవేట్ రంగాన్ని అదుపులో ఉంచడం అవసరమైతే మార్పులు పరిష్కారం చేసుకోండి" అన్నారు.

మంత్రి సుబ్రహ్మణ్యం కూడా తమకూ శ్రీ ధార్‌కూ మధ్య విభేదాలులేవని బాహాటంగా ప్రకటించారు. సమైక్యత అవసరమైన సమయంలో ఈవాదు తమకూ, శ్రీధార్‌కూ మధ్య అభిప్రాయభేదాలను చూపించడంపట్ల కొన్ని వర్గాల ధోరణిపట్ల ఆయన బాధపడ్డారు.

ప్రైవేట్ రంగాన్ని నిషేధించే ప్రక్రియ లేదని శ్రీధార్ స్పష్టంచేశారు. అదే సమయంలో ఎలా లాభాలు గుంజాలా అనే ధోరణిలోకాకుండా దేశ ప్రయోజనాలనుదృష్టిలో

(మిగతా 2వ పేజీలో)

ఉపాధ్యాయులు

ఇందుబాదానగర్, అక్టోబర్ 10 (యు ఎన్ ఐ)

ఎ.ఐ.సి.సి. పాకశాలలో రోజుకు సగటున 50 మణుగుల పిడుగు, 60 క్వింటాళ్ల బియ్యం, 60 క్వింటాళ్ల గోధుమ, 150 టిన్నుల వెజిటేబుల్ నూనె, 60 టిన్నుల నెయ్యి, 80 బస్తాల బంగాళాదుంప 120 మణుగుల కూరగాయలు 500 మణుగుల అరటి వంటి వస్తువులు అవుతున్నాయి.

తలని కాదీదుగులు దరించిన సేవాదళ్ అశ్రమంలోని హరిజన బాలికలు ఎ.ఐ.సి.సి. ప్రతినిధులకు ఆహార పదార్థాలను వడ్డన చేస్తున్నారు.

ఎర్రని టోపీలు ధరించిన దాదాపుడజను మంది ఎ.ఐ.సి.సి. ప్రతినిధులు పలువురిని ఆకర్షించారు. వారిలో గుజరాత్‌లోని, బుల్సార్ జిల్లా పరిషత్ సభ్యులు ఒకరు 1964 వరకు సోషలిస్టులు కాంగ్రెస్ సోషలిజం సాధనకు కట్టుబడుతున్నందున ఎర టోపీలను ధరించడం నిరాడంబరమని ఒకరు వ్యాఖ్యానించారు.

అసమానస్పదమైన పరిస్థితులలోతిరుగుతున్న తొమ్మిది మందిని ఇంతవరకు పోలీసులు అరెస్టు చేశారు. కత్తులు కొట్టివేయడం బొంగతనాల కేసులు కొన్ని జరిగినవి. ఈ సందర్భంగా ఇద్దరిని అరెస్టుచేశారు. ఎ.ఐ.సి.సి. సభా స్థలంవద్ద పూర్తిగా తాగిన మత్తులో ఉన్న ఒకరిని పోలీసులు అరెస్టు చేశారు.

నర్మదానదీ జలాల విషయమై గుజరాత్ వాదనను పరిశీలించేటట్లు గ్రహించేలా చేయడానికి ప్రతిపక్ష కాంగ్రెస్ నర్మదానది జలం కలహాలను వారికి ఇచ్చినది. ఈ నదిపై నిర్మించే ఆగమ్‌డామ్ ఎత్తును నిర్ణయించే బాధ్యత ప్రస్తుతం ప్రధాని తీసుకున్నది.

ఎ.ఐ.సి.సి. చర్చల తీరుపై కాండాల్క్షణ్ ఆక్షేపణ

ఇందుబాదానగర్, అక్టోబర్ 10 (యు ఎన్ ఐ)

ఎ.ఐ.సి.సి. సమావేశంలో ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షులు కాని ఎక్కువ సేపు లేకుండా పోవడం, మంత్రులే ఎ.ఐ.సి.సి. చర్చలలోఎక్కువ సమయాన్ని తీసుకుంటుండటంపైఆంధ్ర పదేశ్ నుండి వచ్చిన ఎ.ఐ.సి.సి. ప్రముఖ ప్రతినిధి వేడు ఆక్షేపణ తెలిపారు.

ఈరోజు ఎ.ఐ.సి.సి. సమావేశ ప్రారంభంలో కాండాల్క్షణ్ బాపూజీ తమ అభ్యంతరాన్ని తెలియజేశారు. సుదూర ప్రాంతాల నుండి ప్రతినిధులు వచ్చారని భారంతా మంత్రులు ఉపన్యాసాలు వినడానికి రాలేదని మంత్రులు వారి అభిప్రాయాలను వినవలసి ఉన్నదని ఆయన అన్నారు. వివిధ అంశాలపై జరిగే చర్చలలో మంత్రులకు ఇతర నాయకులకు ఇచ్చే సమయాన్ని తగ్గించాలని సభ్యులకు ఎక్కువసమయాన్ని కేటాయించాలని కాండాల్క్షణ్ కోరారు.

ఎ.ఐ.సి.సి. సమావేశం జరుగుతుండగా కాంగ్రెస్‌అధ్యక్షులు ప్రధాని ఎక్కువ భాగం సభలో లేకుండాపోవడంపై కూడా ఆయన అసంతృప్తి తెలియచేశారు. ఎ.ఐ.సి.సి. చర్చలకు కూడు ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇస్తున్నట్టుగా లేదని కాండాల్క్షణ్ అన్నారు.

ప్రధాని ఇతర నాయకులు దూర ప్రాంతాలనుండి వచ్చిన ప్రతినిధులతో ఆరాష్ట్రాల సమస్యలను చర్చించడంలో నిమగ్నమై ఉండటంవల్ల సభలో లేకుండా పోతున్నారని ఎ.ఐ.సి.సి. సభల సందర్భంగా గ్రూపు సమావేశాలు జరపడం సంప్రదాయమని ప్రతినిధులు వెల్లడిచేసి అభిప్రాయాలను నాయకులు గమనించకుండా పోవడమనేది లేదని సభాకార్యక్రమాలపాల రికార్డు ఉండనే ఉంటుందని కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ దయాళ్ శర్మ తెలిపారు.

ఎ.ఐ.సి.సి. సభ్యులు తమ రాష్ట్రాల సమస్యలను ప్రధానితో చర్చించడానికి వీలుగా ఆమె తమ పూర్తికాలం పెందాలలో ఉండటానికి వీలుపడదని తాము భావిస్తున్నామని తాము వీలయినంత ఎక్కువ కాలం పెందాలలోనే ఉండగలమని డాక్టర్ శర్మ అన్నారు.

సగరంలో సాయంత్రం వేళ నీటి సరఫరా పూర్తిగా నిలిపివేసే సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ అక్టోబర్ 10

నగరంలో నీటి సరఫరాసాయంత్రముపూట పూర్తిగా నిలిపివేయడం వంటిదే.

హైదరాబాద్ వాటర్‌వర్క్స్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఒక పత్రికా ప్రకటనలో ఈ విషయం తెలియజేశారు.

ఈ యేడాది వర్షాలులేకపోవడంవల్ల నీటి సరఫరాపై నిర్బంధాలు విధించవలసి వచ్చింది. వచ్చే జూన్ నెలలో తిరిగి వర్షాలుకురిసి పరిస్థితి మెరుగు పడేంతవరకు ఈ విధంగా పరిమితంగా నీటి సరఫరా జరగనున్నది.

ఉదయంపూటమాత్రమేగానీటిని సరఫరాచేస్తూ, సాయంత్రంపూట మళ్ళీ పూర్తిగా సరఫరా ఆపివేయడం సంభవమని సూపరింటెండింగ్ ఇంజనీర్ పేర్కొన్నారు.

తప్పని సరిగా కనీసావసరాలకు మట్టుకు నీటిని పొదుపుగా వాడుకోవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మళ్ళీకర్ఫ్యాలంవరకు ఇప్పటి నీటి నిల్వలను జాగ్రత్తగా వాడుకోవలసి ఉందని ఆయన పేర్కొన్నారు.

ఇంట నగరాలకూ, నగర సమీపంలోని పరిశ్రమలకూ నీటిని సరఫరా చేస్తున్న రిజర్వాయర్లలో నీటిమట్టం తగ్గిపోయింది. మామూలుగా నీటిని సరఫరా చేయడానికి కావలసినంత నీరు రిజర్వాయర్లలో లేదు, అని సూపరింటెండింగ్ ఇంజనీర్ తెలియజేశారు. మన చేతులో లేని కారణాల వల్ల ఈ అసౌకర్యం ఏర్పడినందుకు ఆయన ప్రజలు పరిశ్రమలవారికి విచారం వ్యక్తం చేశారు.

ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు న్యాయాధికారుల సమావేశం పరిశీలన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ అక్టోబర్ 10

తెలంగాణా పోరాటంలో ముల్కీ నిబంధనల అమలు నేటికి దెబ్బతుంటిని ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంపై ఏర్పడిన పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు నేడు సమీక్షించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షత వహించారు.

ఈ ఉన్నతస్థాయి సమావేశంలో అధనపు ప్రధాన కార్యదర్శి న్యాయశాఖ కార్యదర్శి న్యాయశాఖ ఉపకార్యదర్శి, అడ్వొకేట్ జనరల్, కేంద్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎన్ ఎస్. విశ్వనాథాచారి సుప్రీంకోర్టు తీర్పు, దృష్ట్యా తీసుకొనవలసిన చర్యలను ఈ సమావేశంలో చర్చించినది.

ముల్కీ నిబంధనల్ని అమలుజరపాలని కోరుతూ సెక్రటేరియట్ కార్యాలయాలపద్ద నేడు పోస్టరు కనిపించాయి. తెలంగాణా ఎన్.జి.ఓ. సంఘం ఈ పోస్టర్లను వేయించింది.

ముల్కీ నిబంధనలకు సంబంధించి పత్రికలలో వచ్చిన కొన్ని ప్రకటనలు అపోహలకు దారితీసినట్టు సూచనలు ఉన్నాయి.

ముల్కీ నిబంధనల విషయంలో ఒక తుది రూపం ఇప్పుడు ఏర్పడినదని ముఖ్యమంత్రి ఇటీవల సుప్రీంకోర్టు వారు వ్యాఖ్యానిస్తూ అన్నారు. ముఖ్యమంత్రి ఎ.ఐ.సి.సి. సమావేశాల నుండి తిరిగి వచ్చిన తర్వాత ఈ సమస్యపై ఒక ప్రకటన చేసే అవకాశం ఉన్నది.

ఒరిస్సా విద్యుచ్ఛక్తి బోర్డుసిబ్బంది సమ్మె సంకల్పం విరమణ

భువనేశ్వర్, అక్టోబర్ 10 (పి.టి.ఐ)

నేడు అర్ధరాత్రినుండి ప్రారంభిస్తామని సమ్మెను ఒరిస్సా విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బంది విరమించుకున్నట్టు సిబ్బంది సంఘం అధ్యక్షుడు శ్రీ రామచంద్రదాస్ ప్రకటించారు.

కోర్టులోనే జడ్జిపై దౌర్జన్యం

కాన్పిన్, అక్టోబర్ 10 (యు ఎన్.ఐ)

జడ్జి దెప్పినతీర్పు తనకు అనుకూలంగా లేదని ఒక కేసులో ప్రతివాది న్యాయస్థానంలోనే ఆ జడ్జిపై దౌర్జన్యం జరిపాడు.

ఎన్కౌంటరు కేసులో సబ్‌జడ్జి కోర్టులో నేడు యీసంఘటన జరిగింది. ప్రతివాది పేరు శ్రీధరన్ శ్రీరామన్ అందు. ప్రతివాదిగా ఉన్న కేసు విచారణకు సబ్ జడ్జి కోర్టుకు అధికారం లేదని పిన్నివల్ సబ్ జడ్జి శ్రీ కె.కె. గోవిందన్ ప్రకటించినపుడు ప్రతివాది కుర్చీ ఎత్తి సబ్‌జడ్జి మీద కి విసిరినాడు. శ్రీ గోవిందన్‌కు దవడపై స్వల్పంగా గాయమైందని పోలీసులు చెప్పారు. ప్రతివాదిని పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

ఈ సంఘటన అనంతరం, కోర్టు కార్యక్రమాన్ని అంతటితో జరిపారు.

శ్రీధరన్ శ్రీరామన్ వకీలును పిలుచుకోకుండా తన కేసును తనే వాదించుకున్నాడు.

అధీనశ్రేణి గుర్తింపును అంతర్జాతీయ సమస్య చేయరాదు: పాకిస్తాన్ నాయకులకు స్వరణ్ సింగ్ హితవు

ఇందుబాదానగర్, అక్టోబర్ 10 (యు.ఎన్.ఐ)

జమ్మూ-కాశ్మీర్‌లో రాజకీయ అధీన శ్రేణి గుర్తింపు పొందిన అయ్యేవరకూ సేవలను ఉపసంహరించుకునేది లేదని విదేశాంగ మంత్రి స్వరణ్ సింగ్ నేడు స్పష్టం చేశారు.

సేవల ఉపసంహరణకు ఆగుర్తింపు అవసరం. ఆగుర్తింపు కార్యక్రమంలో పాకిస్తానీయులు కారణాలు పక్షపాల విధానం వల్ల వివక్షతకం ఏర్పడినదని ఆయన అన్నారు.

భారత-పాకిస్తాన్ సంబంధాలు అంతర్జాతీయ పరిస్థితిగురించి నేడు ఇక్కడ ఎ.ఐ.సి.సి. సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఆగుర్తింపు కార్యక్రమాన్ని అంతర్జాతీయ సమస్య చేయవలదని పాకిస్తాన్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇస్లామాబాద్‌లోనీ న్యూఢిల్లీలో కానీ ముఖాముఖి చర్చలు జరపడానికి ఇండియా సిద్ధంగానే ఉన్నదని ఆయన ప్రకటించారు.

ఉభయదేశాల మధ్యఉన్నత మట్టపు చర్చలు జరపడానికి, విభేదాలను, విభేదాలను పరస్పరద్వారా పరిష్కరించుకోవాలని సిమా ఒప్పందంలో స్పష్టంగా ఉన్నదని ఆయన చెప్పారు.

ఈ విషయంలో పాకిస్తాన్ ఆ విధానాన్నే అనుసరించగలదని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ గుర్తింపుకోవడం ద్వారా రాయబారులపై పదుల సమస్య పరిష్కారం కాకుండా పాకిస్తాన్ అవరోధాలు కల్పిస్తున్నదని ఆయన అన్నారు.

ధుబ్రి, నౌగాంగ్ పట్టణాలలో తీవ్రఉద్రిక్తత

షిలాంగ్, అక్టోబర్ 10 (పి.టి.ఐ)

గోల్పారా జిల్లా ధుబ్రి పట్టణంలోనూ, నౌగాంగ్ పట్టణంలోనూ నేడుకూడా పరిస్థితి ఉద్రిక్తంగానే ఉన్నది.

ఇతర ప్రాంతాలకు అల్లరి వ్యాపించకుండా చూడడానికి ప్రభుత్వం సకల చర్యలు గైకొన్నది.

ధుబ్రిపట్టణంలో నిరవధికంగా కర్ఫ్యూ విధించారు.

కర్ఫ్యూఉన్నా నౌగాంగ్ పట్టణంలో గత రాత్రి, నేడు ఉదయము సుమారు జరిగిన దహనకాండ జరిగాయి.

ఆ ప్రాంతాలలో ఇంతవరకు 300 మందిని అరెస్టు చేశారు.

డి.ఎమ్.కె. నుండి ఎం. జి. ఆర్. సస్పెన్షన్

మద్రాసు, అక్టోబర్ 10 (పి.టి.ఐ.యు.ఎన్ ఐ)

ప్రాథమిక సభ్యత్వంలోనూ పార్టీలోని అన్ని పదవులనుండీ శ్రీ ఎం. జి. రామచంద్రన్‌ను సస్పెండ్ చేసినట్లు డి.ఎమ్.కె. ప్రధాన కార్యదర్శి శ్రీ వి.ఆర్. నెడుంచెజియన్ నేడు ప్రకటించారు.

శ్రీ రామచంద్రన్ ప్రస్తుతం డి.ఎమ్.కె. కోశాధికారిగా ఉన్నారు.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు తన పదవినే ఆలంబనపై ఆ కోశాధికారిపదవి నుండేకాక పార్టీలోని మిగతా అన్నిపదవులనుండీ కూడా ఆయనను సస్పెండ్ చేసారు.

పార్టీ ప్రతిష్ఠకు కళంకం తీసుకువస్తున్న దృష్ట్యా, ప్రాథమిక సభ్యత్వంనుండికూడా శ్రీ రామచంద్రన్‌ను తాత్కాలికంగా తొలగించినట్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ నటరాజన్ చెప్పారు.

పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు శ్రీ రామచంద్రన్‌పై వెంటనే తగుచర్య గైకొనాలని కోరుతూ పార్టీ అధ్యక్షుడు కరుణానిధికి, ప్రధాన కార్యదర్శి నెడుంచెజియన్‌కూ 31 మంది కార్యవర్గ సభ్యులలోనూ 28 మంది మెమొరాండం ఇచ్చినట్టు తెలిపారు.

పార్టీ సభ్యులకు రామచంద్రన్ విజ్ఞప్తి

"నియంతృత్వ కలహాలలో డి.ఎమ్.కె. ధ్వంసమై పోకుండా" కాపాడుకోవాలని పార్టీ సభ్యులకు ఎమ్.జి. రామచంద్రన్ నేడు విజ్ఞప్తి చేశారు.

అన్నాదురై నిర్మించిన పార్టీలో లక్షమంది సభ్యులు ఉన్నారని, తనపై చర్య కోరిన 28 మంది కార్యవర్గ సభ్యులతోటి పార్టీ కాదనీ ప్రముఖ నేతలైన ఎమ్.ఆర్. అన్నారు.

వివిధ స్థాయిలలోని పార్టీ నాయకులు అసలు వివరాలు వెల్లడించాలని కోరానంటే

(మిగతా 2వ పేజీలో)

యుద్ధఖైదీల విచారణకు బంగ్లాదేశ్‌లో త్వరలో ప్రత్యేక న్యాయస్థానాలు

ఢాకా, అక్టోబర్ 10 యు ఎన్ ఐ)

ప్రస్తుతం భారతదేశంలోకల పాకిస్తాన్ యుద్ధ ఖైదీల విచారణకు బంగ్లాదేశ్ ప్రభుత్వం త్వరలో ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటుచేస్తుంది. అటే యుద్ధఖైదీల విచారణ ఎప్పుడు ప్రారంభమయ్యేది ఇచ్చి తంగా లేదీ నిర్ణయం జరుగలేదు.

బంగ్లాదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన యుద్ధ నేరాల దాదాపు వెయ్యిమందిపై సేనలను నిర్బంధించారు. ఇంకా కొన్ని యుద్ధ నేరాలనుగురించి దర్యాప్తు చేస్తూనే ఉన్నాయి.

బంగ్లాదేశ్‌లోని పండొమ్మిది జిల్లాలలో ఏర్పాటుచేసిన వందలాది న్యాయస్థానాలు పాక్ మిలటరీవారిని రహస్య తర్వాత విచారించుతాయి. పాక్ సైనికులలో కలసి వివిధ హోదాలకు జారకులైన మిలటరీ దారు 26 నుండి 30 వేల వరకు బంగాదేశ్‌లోని వివిధ జైళ్ళలో ఉన్నారు.

తూర్పుపాకిస్తాన్ కీలుబొమ్మ గవర్నర్ పనిచేసిన డాక్టర్ ఎ.ఎం. మాలిక్ ఆయన మంత్రి మండలి సభ్యులు ఈ న్యాయస్థానాలలో విచారణకు వచ్చాయి. మాలిక్ కేసు విచారణను నవంబర్ 13 వరకు వాయిదా వేశారు.

దసరా పండుగ సరదాగా చేసుకోండి!
అధునాతనమైన
సూటింగులు - షర్టింగులు
డ్రెస్ మెటీరియల్స్
(సాదా, ఎంబ్రాయిడరీ) చీరెలు
ఇప్పుడే వచ్చినవి!
పర్‌కాష్ బ్రదర్స్
అబిడ్‌రోడ్, బాటా షోరూమ్ ఎదుట, హైదరాబాదు
ఫోన్: 46825

పంజాబ్‌లో విద్యార్థి అల్లర్లపెనుక సి.ఐ.ఎ?

ముఖ్యమంత్రి జాయిల్ సింగ్ అనుమానం

చండీగఢ్ అక్టోబర్ 10 (యు ఎన్ ఐ)

పంజాబ్‌లో విద్యార్థుల అల్లర్ల వెనుక అమెరికా గూఢచారిసంస్థ (సి ఐ ఎ) హస్తం ఉన్నదనితాను అనుమానిస్తున్నట్టు పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ జైల్ సింగ్ నేడు అన్నారు.

విద్యార్థులను దౌర్జన్యచర్యలకు ప్రేరేపించడంలో అకాలీదళ్, సి ఐ ఎ కుమ్మక్కయ్యాయని కూడా తాను అనుమానిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

అకాలీదళ్ కొందరు అధికారులను కూడగట్టుకుని గూండాల సహాయంతో విద్యార్థుల అల్లరిని రెచ్చగొట్టినట్టు తనకు సమాచారం అందినదని కూడా ఆయన చెప్పారు. అల్లరి సృష్టించినవారికి అకాలీదళ్ పోలీసులు, కాపు డబ్బురూపేణగా అందజేసినట్టు ఆయన చెప్పారు.

విద్యార్థుల అల్లరిలో సి ఐ ఎ పాత్ర గురించి కేంద్రానికి తెలియజేయడం లేక పంజాబ్‌లో అంతరంగిక భద్రతాచర్యలు అమలు జరపడం చేస్తారాఅన్న ప్రశ్నకు నా మాధానం చెప్పుకూ తాను ఈ విషయాన్ని పరిశీలిస్తున్నవని దీనిపై త్వరలోనే ఒక నిర్ణయం గైకొంటానని ఆయన పేర్కొన్నారు.

సి ఐ ఎ కి సంబంధించిన మిగతా ప్రశ్నలకు సమాధానాలను ఆయన దాట వేశారు. ప్రస్తుత పరిస్థితిలో తానింకేమీ చెప్పదలచుకోలేదని ఆయన అన్నారు.

విద్యుచ్ఛక్తి సంబంధాన్ని ఆందోళన పాగించవలసినదిగా అకాలీదళ్ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ జగ్‌జిత్ సింగ్ కొంతకాలం క్రితం అకాలీదళ్‌కు లేఖ రాసినట్టు తనకు తెలిసినదని శ్రీ జైల్ సింగ్ చెప్పారు. శ్రీ జగ్‌జిత్ సింగ్ ప్రస్తుతం లండన్‌లో ఉన్నారు.

ELEPHANT BRAND
TRACTOR TYRE RETREADING

Means a lot
□ longer life
□ extra service
□ saving cost
Our exclusive TRACTOR TYRE retread process includes replacements of both lugs and tread.
CALICUT TYRE RETREADING COMPANY
HEAD OFFICE, CALICUT
Branches: Ernakulam, Madras, Nagpur, Trivandrum and Vijayawada
Associates
Mysore Tyres, Mysore
Deccan Tyre Retreading Co, Secunderabad

హైకో ఫ్యాబ్రిక్స్
దసరా పండుగ
స్వర్ణావకాశం
ది. 11-10-72 నుండి 16-10-1972 వరకు
10% ప్రత్యేక రిబేటు
మా అన్ని హైకో ఫ్యాబ్రిక్స్ విక్రయశాలలలో
మరియు
2-4-437 రాంగోపాల్ పేట నిజాం దాబాదు 8/81 స్టేషన్‌రోడ్
పరంగలలో తగ్గింపు కౌంటరులో 20% నుండి 60% వరకు తగ్గింపుతోపాటు
10% రిబేటు కూడా యివ్వబడును.
హైద్రాబాదు కేంద్ర
చేనేత సహకార సంఘం లిమిటెడ్
నారాయణగూడ హైదరాబాదు-29 ఆం. ప్ర
(H.A.)

పంచాంగం

బుధవారం అక్టోబర్ 11

స్వస్తిశ్రీ శాంతిమాన పరీధావినామ సంవత్సర ఆశ్వయుజ శుక్ల చవితి రాత్రి గం 10-32నిం॥ వరకు తదుపరి పంచమి అనూరాధ రాత్రి ప్రొద్దుటు సూర్యోదయాత్పూర్వం॥ గంటల 8-00 నిం॥ వరకు తర్వాత జ్యేష్ఠ. వర్జ్యం ఉదయం గం॥ 7—25 నిం॥ నుండి గం 9-13 నిం॥ వరకు

దినమంతయూ సర్వ సాధారణముగా అశుభము

ఉదయము కొత్త వ్యాపారముల పారంభమునకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్కెట్యులేషన్‌కూ, కిడారంగ సంబంధ విషయములకూ. గృహ వివాహయందు మార్పులకూ బందుమిత్రులనుండి సహాయం పేషకూ శుభముకాదు

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ సంగీత నాట్య, చలనచిత్రరంగ సంబంధ విషయములకూ ప్రయాణములకూ. ఉద్యోగ ప్రయత్నములకూ, స్కెట్యులేషన్‌కూ బహిరంగ సభలకూ శుభముకాదు

వ్యాపార రంగం:— నిండి బంగారములు. స్టాకులు షేరు ధరతగ్గును నూనెలు మానె గింజలు, ప్రతి. జనవరి యుత్పత్తిముగా నుండును

ఆంధ్రభూమి

బుధవారం, 11 అక్టోబర్ 1972

ఉద్యమం పేరిట హింసాకాండ

జ్వాళ పంజాబ్ రాష్ట్రం "బంద్":- అకాలీదళంవారు పిలుపునిచ్చారు:- నిజానికిలాంటివాటిని వారగ, విశేషంగా పరిగణించే దళ ఏనాడో గడిచిపోయిందిగాని క్రిందటి గురువారంనుండి పంజాబ్ రాష్ట్రం నలుమూలలా హింసాకాండ దౌర్జన్యం చెలరేగి. కొన్ని పట్టణాలకు మిలిటరీ దళాలను తరలించవలసిన స్థితి ఏర్పడింది కాబట్టి, తన్మాత్రం విశేషం ఉందని భావించాలి:- అన్ని రకాల ఉద్యమాలవలెనే, పంజాబ్ వ్యవహారంకూడా చాలా చిన్న సంఘటనతో ప్రారంభమైనది:- "మోగా" అనే పట్నంలో విద్యార్థి సోదరులు ఓ సినిమాహాలు దగ్గర కొంచెం కీచులాట తెచ్చుకున్నారు:- తగ్గింపురేట్లతో టికెట్లు కావాలని పటుపట్టి కుదరదనేసరికి ఘర్షణలోకి దిగారు:- తగాయిదా కాస్తా క్షణాలమీద ముదిరింది:- దౌర్జన్యం చెలరేగింది:- ఆనవాయితీ ప్రకారం పోలీసులు రావడం, విద్యార్థి సోదరుల్ని శాంతింపచేయడానికి ప్రయత్నించి. చివరకు కాల్పులు జరపడం, అక్కడికక్కడ ముగ్గురు మరణించడం 28 గురు గాయపడ్డం.— అలా అలా ఎవరూ అనుకోకుండానే జరిగిపోయాయి.

"భారతీయులు సర్వసాధారణంగా శాంతిస్వభావులు:- పైనుండి ఋతురులేవరైనా దుర్బోధలు చేసి పోత్సహిస్తే తప్ప హింసాత్మక చర్యలువాళ్ళకు చేతకావు:- అనియిటివల కాంగ్రెస్ ప్రెసిడెంట్ డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ గారు సూత్రీకరించారు:— ఆమాట ఏముహూర్తంలో అన్నారోగాని, మరుక్షణంనుండి ఢిల్లీ అస్సామ్ పంజాబ్ ఉత్తర భారతంలో చాలా చోట్ల విద్యార్థులు సంఘంమీద తిరగబడి విధ్వంసకాండ ప్రారంభించారు:- వాళ్ళకు సంఘ వ్యతిరేక శక్తుల వాళ్ళు రౌడీలూ. గూండాలూ, యదాశక్తి సహాయం చేస్తున్నారు:- డాక్టర్ శర్మగారు యివ్వడేమంటారో?

పెద్దల సుభాషితాలటుంచి, పంజాబ్ వ్యవహారాన్ని పరికిస్తే మొదట సినిమా హాలువాళ్ళతో పోరాటానికి దిగి, పరిస్థితిని పోలీసు కాల్పులవరకూ తీసుకువెళ్ళిన విద్యార్థిసోదరులు, ఆ తరవాత "పోలీసుల దౌర్జన్యా"నికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా భారీ యెత్తున దౌర్జన్యం ప్రారంభించారు:— మధ్యలో ఎక్కడో. అందులోకి రాజకీయపక్షాలు జొరబడ్డాయి:— అమృత్‌సర్‌లో రెండు వేల మంది గుమిగూడి,—కాంగ్రెస్‌పార్టీ నగర కార్యాలయంమీద దాడి చేసి. నిప్పు పెట్టడానికి గట్టి ప్రయత్నం చేశారు:- యీలోగా, "మోగా" పోలీసు కాల్పులలో మృతుల సంఖ్యా దానితోపాటు రాష్ట్రంలో ఉద్రేకాలూ పెరిగాయి:- షరా. మామూలే:— మన దేశంలో ఉద్యమాలు నడిపే వారందరికీ ఎందువల్లనో గాని, రెయిల్వేస్టేషనులన్నా, రైలు బళ్లన్నా, రవాణా బస్సులన్నా, పరమ అసహ్యం:- అంచేత యధావిధిగా పంజాబ్‌లో చాలా చోట్ల బస్సుల్ని, తగులబెట్టారు:— రైయిళ్ళమీద రాళ్ళవేశారు, స్టేషన్లను పాడుచేశారు:— ఉద్యమం ముదిరేసరికి, మూడు పటాలాలకు మిలిటరీవారిని తరలించారు.

ప్రభుత్వ "దమన విధానానికి" నిరసనగా యివాళ పంజాబ్ మొత్తాన్ని "బంద్" చెయ్యాలని అకాలీ దళంవారు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, రంగంలో దిగారు.

ఆ సంగతి తెలిశాక, ప్రభుత్వంవారు హాయిగా ఊపిరి పీల్చుకుని, "హమ్మయ్య - ఇంక పరవాలేదు." అనుకుంటున్నారట:- అదేమి చోద్యం:- పంజాబ్ సర్కార్ అంచనాప్రకారం, విద్యార్థి సోదరులతో వ్యవహరించడంకంటె అకాలీదళంవారిని అదుపులోనికి తీసుకురావడం సులభమట:- అది వాళ్ళస్వానుభవం కాపచ్చును - బయటివారికి అంత సులభంగా బోధపడకపోతే, అక్కడితో పదిలెయ్యాలి:- పరిణామాలను గమనిస్తే చాలును:- బయటివారు అంతకంటె చేసేదేముంది కనుక?

కార్చిచ్చువలె చెలరేగిన దౌర్జన్యకాండవెనుక అరాచక ప్రియులైన విద్యార్థులూ. వాళ్ళను ఉపయోగించుకోవడానికి పోటీలు పడుతున్న ప్రతిపక్ష పార్టీల మాన్యులూ, ఉన్నారుగాని "సమాజం" అనివించే డిమాండుకాస. అదర్శంకాని, ఒక్కటైనాలేదు:- ఐనప్పటికి ఉద్యమకారులందరూ తమ బలాన్ని నిరూపించడానికి ప్రతిన వహించారు:- పరిస్థితి ఎంతదూరం వెళ్ళిందంటే, ముఖ్యమంత్రి శ్రీ జయిల్ సింగ్‌గారు గాంధీసర్ ఎఐసిసి సమావేశానికి హాజరు కాలేకపోయారు:- రాష్ట్రంలోనే ఉండి శాంతిభద్రతల సంరక్షణ బాధ్యతను స్వయంగా నిర్వహిస్తున్నారు:— కమ్యూనిస్టు పార్టీవారు రంగంలో దిగారు:- వ్యవహారం మొత్తంమీద మెలికలు తిరుగుతున్నది:— ఉద్యమం అకాలీదళం చేతులోకి జారిపోకుండా అరికట్టాలని కమ్యూనిస్టుల ప్రయత్నం:- నిజానికి "మోగా" పట్నంలో అలరి ప్రారంభించిన విద్యార్థి నాయకులు కమ్యూనిస్టు పార్టీ ప్రాభవంలో ఉన్నారట:- దీనా, ప్రస్తుతం అజ్ఞాతవాసంలోకి జారుకున్నారు:- కాంగ్రెస్ పార్టీకి చేదోడు వాదోడుగా ఉన్న కమ్యూనిస్టుపార్టీ సానుభూతి పరులకు అజ్ఞాతవాసం దెనికి:- ముఖ్యమంత్రిగారు శాంతి విజ్ఞప్తి చేస్తూ. "మోగా" పోలీసు కాల్పుల [illegible] "జుడీషియల్" విచారణ జరిపిస్తానని హామీ యిచ్చారు:- ఐనప్పటికి విద్యార్థులు ఎందుకు శాంతించడం లేదు:— లేకపోతే దౌర్జన్యపూరిత ఉద్యమం విద్యార్థి సోదరుల చేతులు దాటిపోయిందా:- ఎవరి భూమిక ఏమిటో అర్థం కాదు:- నిజానికి యిలాంటి పరిస్థితులకు అర్థం అంటూ ఉండదు:- నేటి జీవన పరిస్థితులపైనా వ్యవస్థపైనా. యువతరం తిరగబడుతున్నది:- ఐతే. హింసను చేబట్టి తమ భవితవ్యాన్ని పాడుచేసుకుని, దేశభవితవ్యాన్ని గాయపరుస్తున్నది:- రాజకీయ పార్టీలవారు సమస్త విలువలకూ ఆటవిడుపునిచ్చి, నికృష్టంగా ప్రవర్తిస్తున్నారు:- దేశంలో సర్వత్రా పెరుగుతున్న హింసా ప్రియత్వం, జాతి మానసికి రుగ్మతకు చిహ్నం:- వతనమునేది పరాకాష్ఠనందుకుంటేగాని ఎవరికి తనువిప్పు కలగదేమో.

'పాకిస్తాన్ నుండి దొంగతనంగా బెంగాలీల చేరవేత'

బలూచిస్తాన్ సరిహద్దు రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణ ఖండన

న్యూఢిల్లీ అక్టోబరు 10 (పి టి ఐ).

తూర్పు సరిహద్దు రాష్ట్రం, బలూచిస్తాన్ ప్రభుత్వంలు పాకిస్తాన్‌నుండి బెంగాలీలను దొంగతనంగా తరలిస్తున్నవనే ఆరోపణను ఖండిస్తూ ఉత్తరమాయ ఇస్లామ్ ప్రధాన విభాగపు కార్యదర్శి మౌలానా అబ్దుల్ హకీమ్ ఖండించారు

పిన పేర్కొన్న అరోపణలో నిజం లేదని పత్రికావారులకు నేను కాదని. పూర్తిగా నిరాధారమైనవని మౌలానాహకీమ్ ఒక పత్రికా ప్రకటనలో చెప్పారు రెండు రాష్ట్రాలు, పరస్పరంలకు అప్రతిష్ఠ కలిగించే ఉద్దేశంతోనే అట్టి ఆరోపణలను సృష్టించారని ఆ ప్రకటనలో చెప్పారు

గత నాలుగు నెలల కాలంలో సుమారు ఆరువేల మంది బెంగాలీలు తూర్పు సరిహద్దు రాష్ట్రం బలూచిస్తాన్‌లోనుండి అప్పగించారని పాకిస్తాన్ నిళ్ళ అక్కడినుండి బంగాదేశ్ చేరినట్లు పత్రికల అధిపత్యంలోని "పాకిస్తాన్ టైమ్స్"పత్రిక రాజకీయం ప్రకటించినది

వరంగల్‌లో రేపు తెలంగాణా పాలిటెక్నిక్ ఉద్యోగుల సదస్సు

వరంగల్ అక్టోబర్ 10

తెలంగాణా పాలిటెక్నిక్ కళాశాలల, సాంకేతిక విద్యాలయాలలో పనిచేసే సిబ్బంది సదస్సు ఈనెల 12న ఉదయం 11 గంటలకు ఇక్కడి ప్రభుత్వ పాలిటెక్నిక్ హాస్టల్‌లో జరుగుతుందని వరంగల్ శాఖా తెలంగాణా ఎస్ బి ఓల సంఘం సంయుక్త కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు

వేతనాలస్కేళ్ళు ఉద్యోగ నిబంధనలు, ముల్కీనిబంధనలవంటి తక్షణ సమస్యల గురించి సదస్సులో చర్చిస్తారు

తెలంగాణా ఎన్.జి.ఓ.ల సదస్సు

ముల్కీనిబంధనల అమలువంటి సమస్యల గురించి చర్చించడానికి నవంబర్ ఒకటవతేదీన తెలంగాణా ఎన్ జి ఓల సదస్సు ఏర్పాటుయినదని ఇటీవల ఇక్కడ ఏర్పాటయిన వరంగల్ జిల్లా తెలంగాణా నాన్‌గజిటెడ్ ఉద్యోగుల సంఘం నిర్ణయించినది

"పారిశ్రామిక విధాన తీర్మానంలో మార్పులు చేసే ప్రసక్తిలేదు"

ఎ. ఐ. సి. సి. లో ఆర్థిక తీర్మానం ప్రతిపాదిస్తూ డి. పి. ధార్ స్పష్టీకరణ

ఇందుబాదానగర్, అక్టోబర్ 10 యు.ఎన్.ఐ

పారిశ్రామిక విధానానికి సంబంధించి 1956 వ సంవత్సరంలో జవహర్‌లాల్ నెహ్రూ రూపొందించిన తీర్మానాన్ని సీతారామయ్య పేర్కొన్నట్లే ప్రధాన కి లేదని ఇదివరకు కాంగ్రెస్‌లోకూడా ప్రభుత్వ విధానానికి అదే మార్గదర్శకంగా ఉండగలదనీ పణాళికా మంత్రి డి పి ధార్ నేడు స్పష్టంగా పేర్కొంటారు

ఆ విధానాన్ని మార్చవలసిన్నారనే అనుమానాలను తొలగించవలసినదని ఎ ఐ సి సి సమావేశంలో వర్కింగ్ కమిటీ అందించిన ఆర్థిక తీర్మానం ప్రవేశపెడుతూ ఆయన చెప్పారు

ఆ మార్పుల్ని పిడ వసరంలేదు. ఆ తీర్మానపు శాలను, సారాంశాన్ని కాని అశయాలను కాని మార్చే అవసరం కూడా లేదు అని ఆయన ప్రకటించారు

"ఆ సవరణ"నే ప్రభుత్వ రంగానికి ప్రముఖపాత్ర అని. పరిశీలించాలి. అయితే "ఏయేటు రంగాన్ని పూర్తిగా రద్దుచేసే సమయం" వర్చినదనే అభిప్రాయాలతో హృదయం అను ఏకీభవించనని ఆయన అన్నారు.

పయిటేటు రంగాలలో ముఖ్యమైనవి తీసుకున్నదనీ. కాకపోతే దేశ శ్రేయస్సుకు అనుగుణమైన రీతిలోనే ఆ సంస్థలు పని చేయాలి తప్ప "ఎదో త్వరగా సొమ్ము చేసుకుందామనే"ధోరణిలో వ్యవహరించరాదని ఆయన అన్నారు

1965-1969మధ్యకాలంలో భారీ పరిశ్రమలపట్ల శ్రద్ధ తూపకపోవడమే ఆర్థిక రంగంలో నేటి పరిస్థితికి కారణమని ఆయన అన్నారు

విభేదాలు

ఆతరువాత వ్యవసంగించిన కేంద్ర మంత్రి సి సుబ్రహ్మణ్యం ఆ తీర్మానం గురించి బయటపడిన అభిప్రాయాలు శ్రీ ధార్ అభిప్రాయాలకు అన్న గా ఉన్నాయి

భగవద్గీతలనే ఆ తీర్మానానికి కూడా ఎన్నోరీతులుగా అన్వయం చెప్పుకోవచ్చునని. ఏ ప్రైవేటు మార్పులు అవసరమైతే, ఏమార్పునకూ అభ్యంతరంలేని ఉపనివత్తుల రీతిలో ఉండరాదని ఆయన అన్నారు.

భవిష్యత్తులోపారిశ్రామిక విధానం ఎలా ఉండాలనే దానిని ముందు పరిశీలించాలి 1956లో చేసిన తీర్మానమే సరిపోతే మంచిదే లేక "ఏమైనా మార్పులు అవసరమైతే, ఆ మార్పులు చేయడానికి అంగీకరించి ఆయన అన్నారు

ప. జాబ్‌లో రైల్వే గిడ్డంగి దోపిడీ యత్నం

చండీగఢ్ అక్టోబర్ 10 (యు ఎన్ ఐ పి టి ఐ)

ఒకరోజు వరకూంగా గడచిన తరువాత నేడు పంజాబ్‌లోని వివిధ పట్టణాలలో హింసాత్మక చర్యలు కొనసాగినవి అయితే ఈచర్యలు బహు స్వల్పంగా జరిగాయనీ మొత్తంమీదవరిస్థితి పరాంతంగా ఉన్నదని అధికార వర్గాలవారు చెప్పారు

ఉద్రేకపూరితులైన గుంపును చెదరగొటడానికి పోలీసులు కొన్నిచోట్ల గాలిలో కాల్పులు జరిపారు మరికొన్నిచోట్ల బాష్పవాయువును వినియోగించారు

పెక్కుచోట్ల చదురుమదురుగా సంఘటనలు జరిగినప్పటికి మొత్తంమీద పరిస్థితి పరాంతంగా ఉన్నదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్ ఎస్ తల్వార్ విలేకరులకు చెప్పారు

సంగ్రూర్ జిల్లా అహ్మద్‌గఢ్‌లో రైల్వే గోదాముపై దాడిజరిపిన గుంపుపై పోలీసులు కాల్పులు జరిపారు

హోజిల్కా, అబోహర్ దనూయా, అనందపూర్, సాహిబ్ సంగర్ లలో రైళ్ళపై రాళ్ళు వేశారు జైతో రైల్వేస్టేషన్‌లోని ఒక గదిలో సామాను ధ్వంసం చేశారు.

హోషియార్‌పూర్, లూధియానా ఫిరోజ్‌పూర్‌లలో బస్సులపై రాళ్ళు రువ్వినప్పటికి పెద్దగా నష్టమేమీ జరుగలేదు

మోగా, బురియానా, జాగ్రాంలలో సైన్యం ఇంకా ఉన్నది

రోపార్‌వద్ద ఒక పాలకేంద్రంపై 800 మంది విద్యార్థులు దాడిచేసి పాలు తాగి సినిమాలు పగలగొట్టి వారు చేయవలసిన పనిమానాలపై దాడికి వెళ్లగా పోలీసులు యజమాని పోలీసులకు తిరుగుబాటు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు

అమృత్‌సర్ కాంగ్రెస్ కార్యాలయం దగ్ధం

మోగాలో విద్యార్థులపై జరిగిన అత్యాచారాలనుగురించి అమృతసర్‌లో నేడు విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు ఇల్లా కాంగ్రెస్‌కమిటీ కార్యాలయంలోని ముందు గదికి ప్రదర్శకులు నిప్పుపెట్టారు మూడు వేలకుపైగా విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు

సుధారీ పట్టణంలోని విద్యార్థులు మూడు బస్సులను ఆపివేసినిచోటికి తరలించారు సంగ్రూర్‌వద్ద సినిమాహాలుపై దాడిచేశారు

గతవారం మోగాలో కాల్పులు జరగగా మృతులసంఖ్య ఆరుకు పెరిగింది నేడు చనిపోయిన వ్యక్తి కుటుంబానికి వెయ్యి రూపాయల సహాయాన్ని ప్రభుత్వం ప్రకటించింది

చండీగఢ్‌లో పాఠశాలల మూసివేత

చండీగఢ్, అక్టోబర్ 10 (యు ఎన్ ఐ)

ఈనెల 14వతేదీ వరకు కేంద్రపాలిత ప్రాంతంలోని పాఠశాలలన్నిటిని మూసివేసారు చండీగఢ్ పాలకమండలి నేడు ఉత్తర్వులిచ్చింది

పంజాబ్‌పట్టణాలలో నిదానంగా తిరిగి మామూలు పరిస్థితి నెలకొంటున్నదని పంజాబ్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి చెప్పారు

నిషేధాజ్ఞలు ధిక్కరించి ఊరేగింపు జరిపిన విద్యార్థులను చెదరగొట్టడానికి అమృతసర్‌లో పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు చెదరుమదురుగా జరిగిన అల్లరివంటి సంఘటనలను మినహాయిస్తే మొత్తంమీద రాష్ట్రంలో పరిస్థితి ప్రశాంతగానే ఉన్నదని ఆయన చెప్పారు

గౌహతిలో విద్యాసంస్థల మూసివేతకు ఉపక్రమ్

షిల్లాంగ్, అక్టోబరు 10 (యు ఎన్ ఐ)

గౌహతిలో యూనివర్శిటీని మినహాయించి మిగతా విద్యాసంస్థలన్నింటినీతిరువరి ఉత్తర్వులవరకు మూసివేయాలని కామరూప్ జిల్లా డిప్యూటీ కమిషనర్ నిన్న ఉత్తర్వులు జారీచేశారు

ప్రభుత్వ కార్యాలయాలలోను విద్యా సంస్థలలోను పనిని స్థగితంచేయాలని విద్యార్థులను నిరసనం గ్రేకోన్న దృష్ట్యా మొన్నరాత్రి నుండి గౌహతి పట్టణంలో నిషేధాజ్ఞలు విధించారు.

బొంబాయి వ్యాపారిని మోసగించిన కేసులో ముగ్గురి అరెస్టు

బొంబాయి అక్టోబర్ 10 (యు ఎన్ ఐ)

ఆదాయం పన్నుశాఖ అధికారులమని చెప్పుకొని నగరంలోని పది వ్యాపారులను మోసగించిన వారిలో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు వారి నుండి లక్ష 40 వేల రూపాయలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు

దిగువమధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు ఆదాయం పన్నుశాఖ కార్యాలయంలో గుమాస్తా ఉద్యోగం కావడం, ఆదాయం పన్ను శాఖ కార్యాలయంలో గుమాస్తా విశ్వసనీయతా పత్రాలే అదాయం పన్ను శాఖ నోటీసులను జారీచేసే పద్ధతులనూ నేర్చుకుని పోలీసులను జారీచేశారు

ఆర్మూరులో కవి సమ్మేళనం

ఆర్మూరు, అక్టోబర్ 10

గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆర్మూరు జిల్లాలోనివున్న పాఠశాల తరపున తెలుగు రచయితల సమాఖ్య "ఇందూరు భారతి" ఆర్మూరుశాఖ సభ్యులు ఈనెల 6వ తేదీన సాయంత్రం 4 గంటలకు కవి సమ్మేళనం జరిపారు ఆర్మూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ బిల్లర శ్రీరామమూర్తి "ఇందూరు భారతి" కవులను ఆహ్వానించారు

శ్రీ గౌతమ కళాసమితి హితవరి, నిజామాబాదు గిరిరాజ కళాశాల ఆంగ్లోపన్యాసకులు, ప్రముఖ కవి పండితుడు శ్రీ కేశవపురి వీరభద్రాచారి ఆధ్యక్షత వహించారు. జీవితవిమర్శనమే సాహిత్యమని కవిత్వంలో తప్పకుండా సమకాలీన సమాజం ప్రతిబింబించాలని నొక్కి వక్కాణించారు ఆర్మూరులో ఇందూరు భారతిశాఖ కలిగిస్తున్న సాహితీ సంచలనానికి తమ హర్షం వ్యక్తం చేశారు

ఈ కవిసమ్మేళన కార్యక్రమంలో పాల్గొనడానికి ప్రత్యేక ఆహ్వానితులుగా నిజామాబాద్ నుంచి విచ్చిన శ్రీయుతులు సెలవరంధాములు బద్దూరి వరప్రసాదం. ఎం రామారావు డి వి సుబ్బారావు లక్ష్మణ కె వీరభద్రాచారి, కుమారిస్వాతి, సరోజ తమ కవితలు విన్పించారు

అంతేగాక శ్రీయుతులు ఏ సూర్యప్రకాశ్ యు వి ఎల్ ఎస్ మూర్తి ఎస్. భాస్కరరావు. సర్వింగ్‌రావు పురుషోత్తం నారాయణచారి, మహాదేవ శ్రీనివాసరావు బి రామప్పమూర్తి. ఎస్ గంగాధర్ పి లూమాగౌడ్, హాజిఅబుల్ ఖాదర్, ఆదిల్ రసీదీ ముక్తదిరీ సిద్దేశ్వరి నరసింహాచార్య, మదర్శిన్, మరియు కుమారి వి కుసుమబాల. శ్రీమతి త్రిపురసుందరి, కుమారి శ్రీలత కవితాగానం చేశారు

మధ్యలో ప్రముఖ రేడియో గాయని శ్రీమతి త్రిపురసుందరి లలిత సంగీతం విన్పించారు

ఆర్మూరు జిల్లా వరిపడువ్వత పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ నారాయణా చార్య వందన సమర్పణ చేశారు

ఇందూరు భారతి సాహితీగోష్ఠి

ఆర్మూరు పంచాయతీసమితి కార్యాలయంలో ఈనెల 8వ తేదీన తెలుగు రచయితల సమాఖ్య "ఇందూరు భారతి" ఆర్మూరు శాఖ సాహితీగోష్ఠి నిర్వహించింది ఆదూరు జిల్లా వరిపడ్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ నారాయణాచార్య కార్యక్రమాలకు వ్యవహరించారు

సభ్యులుతెలిసిన కొత్త రచనలపరిచయాలు గింద ఇందులో శ్రీయుతులు పురుషోత్తం, సర్వింగ్‌రావు యు వి ఎల్ ఎస్ మూర్తి ఎస్ భాస్కరరావు, ఏ సూర్యప్రకాశ్, కుమారి శ్రీ లలిత కుమారి వెంకటలక్ష్మి ప్రభృతులు పాల్గొన్నారు

దేశంలో సి.ఐ.ఎ., కె.జి.బి. అక్రమ కార్యకలాపాలు

మన సి.బి.ఐ, సి.ఐ.డి. శాఖల అసమర్థత రుజువౌతున్నదని హెచ్.వి. కామత్ విమర్శ

న్యూఢిల్లీ అక్టోబర్ 10 (పి టి ఐ)

భారతదేశంలో సి ఐ ఏ అక్రమ కార్యకలాపాలను బట్టబయలుచేసి ఎదుర్కొనాలని సోషలిస్టు నాయకుడు శ్రీ హెచ్. వి కామత్ నేడు కోరారు అయితే మన దేశములో విశాఖపట్నంలోను సోవియట్ గూఢచారిశాఖ కె జి బి వమయం పెట్టుకొనడానికి ఎటువంటి అనుమతులూ లేవని ఆయన విశ్వసించారు

విదేశీ గూఢచారి సంస్థలు తమ అక్రమ కార్యకలాపాలను రుజువు చేసుకోవాలని కోరడం వల్ల. మన గూఢచారిశాఖ అసమర్థత వెల్లడౌతున్నదని శ్రీ కామత్ ఒక పత్రికా ప్రకటనలో చెప్పారు విదేశీ గూఢచారి సంస్థలు ఏలాగా అక్రమ కార్యకలాపాలు సాగిస్తున్నవనే స్పష్టంగా ప్రకటించి, వాటిని అరికట్టడం విశేషాన్నికి పొద్దుకాదనిండలేదు అమెరికా, సోవియట్ గూఢచారి సంస్థల అక్రమ కార్యకలాపాలను పట్టిగట్టి. తగిన విచారణ చర్యలు చైకొనడము మన సి బి ఐ. సి ఐ డి వంటి శాఖలకు చేతకాదా అని శ్రీ కామత్ ప్రశ్నించారు

అమెరికా-రష్యాల మధ్య జరుగుతున్న ఉద్రిక్తత సడలి పోవటంతో. సి ఐ ఏ, కె జి బి సంస్థలు పనిచేయడానికి అడ్డులు, తొలగిపోయాయి అనుకుంటే కాంగ్రెస్ పొత్తుకలిపిన మిత్రపక్షాల కమ్యూనిస్టు పార్టీతో సహా వివిధ పార్టీల ఆందోళనోద్యమాలకు కారణం ఏమిటని శ్రీ కామత్ అన్నారు

పాకిస్తాన్ రాజ్యాంగ రచనా సంఘం

న్యూఢిల్లీ. అక్టోబరు 10 (పి టి ఐ)

పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీకి చెందిన రాజ్యాంగరచనా సంఘం అధ్యక్షునిగా శ్రీ అబ్దుల్ హఫీజ్ పీర్జాదా నిన్న ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పాకిస్తాన్ రేడియో తెలిపినది

విద్యా మంత్రి అయిన శ్రీ పీర్జాదాకు శ్రీ మహమూద్ అలీ కసూరి రాజీనామా చేసినందున్న వ్యాయి కాగా పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి అప్పగించారు

25 సభ్యులుగల రాజ్యాంగ రచనా సంఘం సభ్యునిగా శ్రీ కసూరి కొనసాగుతారని పాకిస్తాన్ రేడియా పేర్కొన్నది

చింతల్‌ఘాటు పంచాయతీ భవనం శంకుస్థాపన

హైదరాబాద్ అక్టోబరు 10

నమాజ్ వికాస కార్యక్రమం సందర్భమున చింతల్‌ఘాట్ గ్రామపంచాయితీ భవనానికి హైదరాబాద్ జిల్లా డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ వి. పాండు శంకుస్థాపన జరిపారు.

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆధునికీకరణ

ఇందుబాదానగర్ అక్టోబర్ 10 (యు ఎన్ ఐ)

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆధునికీకరణ పథకాన్ని ఈనెల 14, 15, 16, 17 తేదీలలో ఉదయం పదిన్నర గంటలనుండి పన్నెండున్నర. సాయంకాలం 2-10 గంటల నుండి 5-00 గంటల వరకు ఆలిండియా రేడియా హైదరాబాద్ నుండి ప్రసారం చేస్తారు

ఈ కార్యక్రమాన్ని విజయవాడ రేడియో స్టేషన్‌కూడా రిలే చేస్తుంది

* * *

కాలికట్‌పై అంతర్ విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ పైటిల్

బెంగుళూరు అక్టోబర్ 10 (యు ఎన్ ఐ)

ఇక్కడ జరుగుతున్న దక్షిణమండలం అంతర్ విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ పోటీలో పి సూర్యప్రకాశ్ 2-0స్కోర్లుతో ఓడించి కాలికట్ విశ్వవిద్యాలయానికి నిలుపుకున్నది

* * *

డి. సి. ఎమ్. ఫుట్‌బాల్ పోటీలో సికిందరాబాద్ ఏ. ఓ. సి. గెలుపు

న్యూఢిల్లీ అక్టోబర్ 10 (యు ఎన్ ఐ)

ఇక్కడ జరుగుతున్న డి సి ఎమ్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో ఢిల్లీ కోట్లను ఒక-1 స్కోర్‌తో ఓడించి సికిందరాబాద్‌కు చెందిన ఏ ఓ సి ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నది మరొక మ్యాచ్‌లో ఫైనల్స్‌కు చేరుకున్నది మరొక మ్యాచ్‌లో సికింద్రాబాద్ సెంటర్‌ను ఢిల్లీకిచెందిన ఇండియన్ నేవల్ స్పోర్ట్స్ ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నది

డి.ఎమ్.కె.లో ముసలం

(1వ పేజీ తరువాయి)

నాయకులపై "బురద చల్లడం కా"దనీ, ప్రతిపక్ష ఆరోపణల దృష్ట్యా విచారణ నిమాపించుకోవడానికేనని ఆయనన్నారు.

మనోహరన్ వ్యాఖ్య

ఈ సస్పెన్షన్ వార్తకు "దిగ్భ్రమ, ఆశ్చర్యం" కలిగించాయని లోక్‌సభలోని డి ఎమ్ కె పక్షనాయకుడు కె మనోహరన్ వ్యాఖ్యానించారు

కార్యవర్గంలో తాను కూడా సభ్యుడిగా ఉన్నా, తమలోను ఈ విషయం తెలియదని ఆయన అన్నారు

మరికొంతమంది సభ్యులపై చర్య

ఈ చర్యతర్వాత ముందు ఏమవుతుందో ఇప్పుడే చెప్పలేము అయితే పార్టీ అగ్రనాయకులలో కొందరిపై వర్తకమీనుకులే అవకతవకలున్న రాజకీయ వరిశీలకులు కాదన లేదు అని ఎమ్ జి రామచంద్రన్ సస్పెన్షన్‌కు దారితీసిన సంఘటనలలో కూడిన కార్యకర్తలు నిర్దేశించిన వ్యతిరేక వారికి వినిపించిన పార్టీ సమాయ కార్యకర్తలు, కార్యక్రమంత్రి శ్రీ ఎన్. వి నటరాజన్ అన్నారు

ఈ నెల 12వ తేదీ నుండి జరుగ బోయిన పార్టీ కార్యవర్గం, జనరల్ కౌన్సిల్ సమావేశాలలో చర్చలు తీవ్రంగా ఉండవచ్చునని కొన్నివర్గాలు వ్యాఖ్యానిస్తున్నవి.

వల్చే సమావేశాలలో కొన్ని మౌలిక సమస్యలు లేవనెత్తగలవనీ, అగ్రనాయకులు బందువులు కొందరు అనుకోకుండా దనవంతులే కూర్చున్నారనీ, అగ్రనాయకుల అసిపాస్తుల వివరాలు తెలియజేయకపోతే తాను పదవులకి వెళ్ళి ప్రచారం చేయగలనని శ్రీ రామచంద్రన్ లోగడ చేసిన పకటనను ఈ చర్చలు సమర్థించాయి

గతవారంలో జరిగిన అన్నాదురై జన్మదిన సభకు తనను పిలువలేదని శ్రీ ఎమ్ జి రామచంద్రన్ ఆరు వారాలు అన్నట్టు ఈ చర్చలవల్ల తెలిసింది

రామచంద్రన్ అభిమాన సంఘాన్ని కరుణానిధికుమారుడు సినిమానటుడు ముత్తు అభిమాన సంఘాలుగా మార్చే యత్నాలు జరుగగా వాటిపై చర్యలు చేపట్టాయనీ, ఆ కార్యక్రమ కారుడు తనకుమారుడు ప్రతిభవల్ల పెకిరావాలి కాని రాజకీయ పలుకుబడితో కాదని ఆ సంఘాలను రద్దు చేయించినట్టు వీరు చెప్పారు

ఎమ్. జి. ఆర్. అభిమానుల ఆందోళన

మదురైలో శ్రీ ఎమ్ జి ఆర్ అభిమానులు రాళ్ళు విసిరినట్టు డి ఎమ్ కె. జండాలను కిందికి దించివేసినట్టు వారణ వర్తమానాలు అయితే ఇవి దుండగులు చేసిన పనులని పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని పోలీసులు చెప్పారు.

మదురైలో కొన్ని చోట్ల సోడాబుడ్డీలు విసిరారు అదనపు పోలీసుబలం గస్తీపెట్టినట్టు

తమిళనాడు కాంగ్రెస్ వ్యవహారాల్లో ప్రధాని జోక్యానికై విజ్ఞప్తి

ఇందుబాదానగర్ అక్టోబర్ 10 (యు ఎన్ ఐ)

తమిళనాడు అధికార కాంగ్రెస్ వ్యవహారాలలో జోక్యం చేసుకోవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాళ్ శర్మను, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని తమిళనాడులోని శాఖలు కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు నమ్మలు కోరారు.

రాష్ట్రంలో కాంగ్రెస్‌ను సంఘటిత పరచాలన్న ఆసక్తి శ్రీ

సింధీ శరణార్థులను పాకిస్తాన్‌కు పంపవద్దని ప్రధానికి అభ్యర్థన

ఇందుబాదానగర్ అక్టోబర్ 10 (యు ఎన్ ఐ)

గత డిసెంబర్‌లో పాకిస్తాన్‌తో యుద్ధం జరిగినప్పుడు భారతదేశానికి వచ్చిన లక్ష మంది సింధీ శరణార్థులను తిరిగి పాకిస్తాన్‌కు పంపివేయరాదని అఖిల భారత కాంగ్రెస్ కమిటికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి అఖిలభారత సింధు సేవా సంఘం విజ్ఞప్తి చేసింది.

ఈ సింధీ శరణార్థుల పునరావాసాని కై ప్రభుత్వం బంగ్లాదేశ్ శరణార్థుల పేర వేసిన నిధులను కొంత కాలం కొనసాగించాలని, వీరిని బలవంతంగా పాకిస్తాన్‌కు పంపివేస్తే పాకిస్తాన్ వారిని పూర్తిగా నమ్మరూపాలు లేకుండ చేసివేసారని ఎ ఐ సి సి కి అందచేసిన మెమొరాండంలో ఈ సంఘం సూచించింది.

1947 భారత స్వాతంత్ర్య పలాన్ని అనుసరించి పాకిస్తాన్ సింధీ మన దేశానికి వలసవచ్చే హిందువులకు ప్రభుత్వం ఆశ్రయాన్ని ఇవ్వవలసి ఉంటుందని పాకిస్తాన్‌లోని హిందువులపై జరుగుతున్న అత్యాచారాలను వివరిస్తే ఒక లేఖ ప్రధాని కూడా ఈ మెమొరాండంతో అతి పంపారు.

ఈ నెలాఖరు వారంలో సహకార గృహనిర్మాణ సంఘాల సమ్మేళనం

హైదరాబాద్ అక్టోబర్ 10

గౌన్‌ఛాండీలోని రాష్ట్ర సహకార భవనం అధ్యర్థాన ఈ నెల చివరివారంలో రాష్ట్రంలోని సహకార గృహనిర్మాణ సంఘాల సమ్మేళనం జరగనుంది.

రాష్ట్రసహకార గృహనిర్మాణ సంఘ సమాఖ్య సహకారంతో ఏర్పాటయ్యే ఈ సమ్మేళనంలో సహకార గృహనిర్మాణ కేంద్రాలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చిస్తారు.

బొంబాయి వడీ వ్యాపారస్తునిమోసగించి 70వేలు అపహరణ

బొంబాయి అక్టోబర్ 10 (యు ఎన్ ఐ)

సెంట్రల్ బొంబాయిలో మొన్న అదాయం పన్ను అధికారులమని చెప్పుకుంటూ వచ్చిన ఆగుగురు వ్యక్తులు ఒక వడ్డీ వ్యాపారుని మోసంచేసి 70వేల రూపాయల నగదు ఎత్తుకుపోయారు.

గృహపరిశోధన ఉన్నదేమో సోదా చేయడానికి వచ్చామని చెబుతూ వారు మూల్చాద్ గాంధీపేట ఇంటో ప్రవేశించారు.

తమవద్దనున్న 70వేల రూపాయలు సరయ స్వాధీనంచేసి కొని అదాయం పన్ను శాఖ కార్యాలయానికి వచ్చి కలుసుకోవలసినదిగా చెప్పి వారు వెళ్ళిపోయారని పోలీసులు చెప్పారు.

నేపాల్ మాజీప్రధాని తులసిగిరికి కొత్త పదవి

రాజు వీరేంద్రకు రాజకీయ సలహాదారుగా నియామకం

కాట్మండు అక్టోబర్ 10 (యు ఎన్ ఐ)

నేపాల్ మాజీ ప్రధాని డాక్టర్ తులసి గిరిని రాజు వీరేంద్రకు రాజకీయ సలహాదారుగా నేడు నియమించారు.

డాక్టర్ తులసిగిరి మాజీ హోంమంత్రి, పంచాయతీ శాఖల మంత్రి పదవి వదిలి గయా ప్రసాద్ గయావలి, యిద్దరూ జాతీయ పంచాయతీనుండి గతంలో రాజీనామాచేసిన అనంతరం రాజుకు అవసరమైనప్పుడు జరిగిన సంప్రదింపుల్లోనే రాజకీయ సలహాదారుగా డాక్టర్ తులసిగిరి నిలుపబడ్డట్టు రాజ ప్రాసాదం నుండి నేడు పత్రికలకు విడుదలయింది.

ఈ పదవీ నియామంవల్ల ప్రధాని కీర్తినిధి విస్తృతం మరింత సుస్థిరమౌతుందో లేక ఆయనకు వ్యతిరేకంగా మారుతుందోనని రాజకీయ పరిశీలకులు ఆశ్చర్యపడుతున్నారు.

రాజకీయ సలహాదారుగా డాక్టర్ తులసి గిరికి చెలిగే వేతనం. ఆయన హోదా యితర సర్వీసు నిబంధనలను రాజుబిరేంద్ర నిర్ణయిస్తారు.

మాజీ మంత్రి శంభు ప్రసాద్ గయావలికి నూతన పదవి యేదీ పత్రికలందలేదు.

డాక్టర్ తులసిగిరి, శంభు ప్రసాద్ గయావలి సోనే పోవియట్ యూనియన్‌లో నేపాల్ మాజీరాయబార దామోదర పంచేర్ జంగ్ బహదూర్ రాణాను రాధా ప్రసాద్ ఘిమిరేను జాతీయ పంచాయతీ సభ్యులుగా నామినేట్ చేశారు. వీరిద్దరిని నామినేట్ చేయడంతో, మంత్రివర్గంలో బాగా మార్పులు జరుగుతాయేమోననేఊహాగానాలు సాగుతున్నాయి. ప్రస్తుత మంత్రులలో అదనపు పదవి జరుగురికి జాతీయపంచాయతీ సభ్యత్వం కొద్దినెలలలో పూర్తికానున్నది.

అంబాసగర్‌లో శ్రమదానం

సికిందరాబాద్ అక్టోబర్ 10

అంబాసగర్ (పార్కింగుల్) సంక్షేమ అభివృద్ధికమిటీ ఆధ్వర్యాన గాంధీజయంతి వారోత్సవ సందర్భంగా గత ఆదివారం నాడు ఆ నియోజకవర్గానికి చెందిన జానన సభ్యుడు శ్రీ ఎల్ నారాయణ సభ్యులతో శ్రమదానం జరిపారు. ఆ నాడు ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆ ప్రాంతంలోని రోడ్డు మురుగు కాలువ మొదలైనవి ఊడ్చి పరిశుభ్రపరచారు. ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్షుడు శ్రీ ఎం జగన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం ఎస్ కిషోర్‌తోపాటు శ్రీయుతులు టి ఆనందకుమార్, బదా భుమిరాం, టి. అర్ సాంబ పాబుద్దీన్, మహమ్మద్ బాబా బోటా భుమియా, ఎ జోసెఫ్ భగతీ రామ్ ఎమ్ నాగేష్ రాజారాం కె రామచందర్ ఎస్ నారాయణ పున్నయ్య, మునయ్య, ఏడు కొండలు, రాములు బోలయ్య, చిన్న బోలయ్య, సుబ్బారావు, వెంకటస్వామి, తిరుపతికొండ, నరసింహ కృష్ణ, టి వెంకటేశ్వర్, భాస్కర్‌రావు, మూర్తిజాయణ ఎస్ కోటేశ్వరరావు

చిత్తూరులో 60 వేల విలువచేసే రసాయనిక ఎరువుల స్వాధీనం

హైదరాబాద్, అక్టోబరు 10 (యు ఎన్ ఐ)

సుమారు 60వేల రూపాయల విలువగల 1868 బస్తాల రసాయనిక ఎరువులను నిర్మాణశాఖ అధికారులు గత శనివారం నాడు చిత్తూరులో జరిపిన దాడులలో స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంలో ఇద్దరిని అరెస్టుచేసినట్లు నిర్మాణశాఖ సూపరింటెండెంట్ శ్రీ గుడిపాటి రావు నిన్న ఇక్కడి చెప్పారు.

గుంటూరులోని ఒక చోటనొక డీలరు ఈనెల 6వ తేదీన జిల్లా మార్కెటింగ్ సొసైటీనుండి 10 క్వింటాళ్ళ పొయ్యంతో ఎరువు దానిని చోటనిపోకు చేర్చకుండా మార్గమధ్యంలోనే అమ్మివేసినట్లు అయన చెప్పారు. ఈషాయజమానిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లుకూడా ఆయన తెలిపారు.

కానిస్టేబుల్స్‌గా నిజితో జీవిస్తున్న మాజీ 'నేరస్తుల తెగ'వారు

పాట్నా అక్టోబర్ 10 (పి టి ఐ)

పోలీసు కానిస్టేబుల్స్‌గా నియమించబడిన దర్భాంగా జిల్లాలోనిఒక "మాజీ నేరస్తుల" తెగకు చెందిన 200 మంది క్రమశిక్షణతోను ఎంతో నీతినియమాలతోను తమ విధుల కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నట్లు పోలీసు పోలీసు ఇనస్పెక్టర్ జనరల్ శ్రీ రవిరాయ్ చెప్పారు. పశుత్వానికి లొంగిపోయిన అనంతరం వీరిని కానిస్టేబుల్స్‌గా నియమించారు.

ఉద్యోగాలిచ్చిన పిమ్మట వారిపై గట్టి నిఘావేసి ఉంచారని అయితే వారి ప్రవర్తన గురించి బాలామంచి నివేదికలు అందాయని ఆయన చెప్పారు.

ఈ తెగవేరు "రుఫూర్ పూరీ దుసాధ్" ఈతెగకు చెందిన నమూనా వెయ్యిమంది లో గిపోయారని శ్రీరాయ్ తెలిపారు. వీరిలోంగుర్తు నిరుపాత దర్భాంగా జిల్లాలోని మిథిలని సబ్ డివిజన్‌లో దొంగతనాలు లేకుండా పోయాయని ఆయన పేర్కొన్నారు.

బోరవృత్తిని విరమించడం వల్ల నేడిగా కొందరు తమ తోడబాటికి నచ్చజెప్పారనికూడా ఆయన చెప్పారు. ఒకప్పుడు ముఖ్యరీ పూరీకు చెందిన నలుగురు పేరు మోసిన నేరస్తులు బోరవృత్తిని వదిలిపెట్టేందుకు సచ్చజెప్పారు.

మంత్రి మహేంద్రనాథ్ కొడంగల్ వేంకటేశ్వర ఆలయ సందర్శన

కొడంగల్ అక్టోబర్ 10

కొడంగల్ శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని రాష్ట్ర ఎక్సైజ్ శాఖామంత్రి శ్రీ మహేంద్రనాథ్ ఈ నెల 8న సందర్శించారు. మంత్రికి ఆలయ ధర్మకర్త శ్రీ నందారం మిడిదొడ్డి నర్సింహులు స్వాగతం పలికారు. మంత్రి వెంట స్థానిక శాసనసభ్యుడు శ్రీ నందారం వెంకటయ్య ఉన్నతాధికారులు ఆలయాన్ని సందర్శించారు.

ముల్కీ నిబంధనలు తిరగదోడడం అనర్థదాయకం

పెద్ద మనుషుల ఒప్పందం ఆధారంగా ఆర్డినెన్స్ అమలుకు మార్క్సిస్టుపార్టీ సూచన

విజయవాడ, అక్టోబర్ 10 (పి టి ఐ)

ముల్కీనిబంధనలను పునరుద్ధరించుతూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కాలక్రమాన్ని ఏమేది సంపన్నత్వాలు వెనక్కి తిప్పుతున్నదని మార్క్సిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ ఒక పత్రికలో పేర్కొన్నది.

ముల్కీ నిబంధనలు తొలిదశలో పాలకులు కాని ఆయన వర్గం కాని ఇప్పుడు అధికారంలో లేని ఏ సంస్థానం కోరకు ఆ నిబంధనలను రుద్దుకొందారు అది కూడా అస్తిత్వంలో లేదని సుప్రీంకోర్టు తీర్పును ఇచ్చినంగా అమలు పరిస్తే తీవ్రమైన అవ్యవస్థపరిస్థితులు ఏర్పడుతాయని రాష్ట్రంలోని ఒక ప్రాంతంలో అధిక సంఖ్యాకులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా అవుతాయి ఆంధ్రప్రదేశ్ మార్క్సిస్టుపార్టి కార్యదర్శివర్గం ఆ పత్రిక లో సూచించినది.

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ముఖ్యమంత్రిచేసిన వ్యాఖ్య విచ్ఛిన్నకరమైనదిగా దురుద్దేశ పూరితమైనదిగా ఉన్నదని రాష్ట్ర సమైక్యతకై అయిన వ్యక్తంచేసిన అదురా బాటకమైనదని ఈపార్టీ అభిప్రాయపడినది.

1956 పెద్దమనుషుల ఒప్పందం రాష్ట్ర సమైక్యతకు తగు పాతిపదికను సమకూర్చినదని దానిని నిజాయితీ పూర్వకంగా అమలుపరుస్తే చాలని పరిస్థితులు తీవ్రరూపం దాల్చకముందే ఈ ఒప్పందం పాతిపదికగా రాష్ట్రపతి ఆర్డినెన్స్‌ను జారీ చేయడం తగునని ఈపార్టీ సూచించినది.

నిజామాబాద్ తెలుగు రచయితల సంఘం

ఆధ్వర్యాన కవితాగోష్ఠి

నిజామాబాద్, అక్టోబర్ 10

నిజామాబాదు జిల్లా తెలుగు రచయితల సంఘం సమావేశం స్థానిక వక్రంగుడిలో ఈనెల 1వ శ్రీ నంబి శ్రీధరరావు అధ్యక్షతన జరిగింది. గాంధీజయంతిని పురస్కరించుకొని, శ్రీమాన్ కందాళై లక్ష్మీధర సింహాచార్యులు, శ్రీ గజపతి రామచంద్రరావు శ్రీ తిరునగరి నరసింహులు, శ్రీ టి నరసింహం శ్రీ నంబి శ్రీధరరావు తమ రచనలను చదివి వినిపించారు. శ్రీ శ్రీ శ్రీధరరావు తాము రాసున్న గీతా సువాదము ద్విపదను, ఒక అధ్యాయము, శ్రీ గుండే లింగం దిగారు కొంచిగోపన్న పెదనున్న పత్యేకతను చదివి వినిపించారు.

అమృతాంజన్ గ్రిప్‌మిక్చర్

పాప ఆరోగ్యానికి, సంతోషానికి దివ్యామృతం.

అజీర్ణం, వాయువు, కలతనిద్ర, వాంతులు, విరేచనాలవంటి బాధలు వెంటనే తగ్గిపోతాయి. ఆకలి, జీర్ణశక్తి బాగా ఉంటాయి. పాపాయి ఆరోగ్యం బాగుపడుతుంది.

FDS AG 1660 TEL A

అమృతాంజన్ లిమిటెడ్

ధరను అదుపులో ఉంచటానికి తోడ్పడండి

ఎక్కువ చెల్లించకండి

శంకర్ సిమెంటు మేలురకం సిమెంటు, అయినా మీరు దానికి ఎక్కువ ధర చెల్లించవలసరంలేదు.

అధికారం పొందిన స్టాకిస్టులవద్దనుండి మాత్రమే కొనండి. స్టాటిస్టిషన్ సర్టిఫికేట్ ఉన్నట్లు గమనించండి.

అమలునందున్న అధికారపరచబడిన ధరను మాత్రమే చెల్లించండి. ఇట్టి ధర ప్రతి డిపోలోను ప్రదర్శించబడియుంది.

SANKAR CEMENT I C

ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ 175/1, మౌంట్ రోడ్డు, మద్రాసు 2.

తయారుచేయు

శంకర్ సిమెంట్

ప్రమాణ చిహ్నంపై పూచీ ఇవ్వబడింది.

స్నేహల ఉపసంహరణకు ముందు షరతులులేవు

భారత వైఖరి సిమ్లా ఒప్పందానికి విరుద్ధమని జనరల్ అసెంబ్లీలో పాక్ ప్రతినిధి వాదన

ఐక్యరాజ్యసమితి అక్టోబర్ 10 (పి టి ఐ)

కాశ్మీర్‌లో జాతీయ స్వేచ్ఛ కోసం పోరు తరువాతనే సేనల ఉపసంహరణ జరుగగలదనే వైఖరినిఅవలంబించడం సిమ్లా ఒప్పందంలో పేర్కొన్న దానికి దాని లక్ష్యానికి కూడా విరుద్ధమని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో నిన్న పాకిస్తాన్ వాదించినది.

పాకిస్తాన్ ప్రతినిధి పర్గానికి జాయ కత్వం వహిస్తున్న అల్ప సంఖ్యాక వర్గాల మంత్రి రాజా తిదిప్‌రాయ్ సమితి జనరల్ అసెంబ్లీలో మాటాడుతూ యీ విధాన ప్రకటనచేసారు.

కాశ్మీర్ సమస్య, పాకిస్తాన్ యుద్ధ ఖైదీల విడుదల సమస్య, బంగ్లాదేశ్ గుర్తింపు సమస్య, సిమ్లా ఒప్పందం మొదలైన అంశాలను ఆయన ప్రస్తావించారు.

సిమ్లా ఒప్పందం భారత పాకిస్తాన్ దేశాల మధ్య సమస్యలన్నిటి పరిష్కారానికి దోహదంచేసే ఉభయ దేశాల సంబంధాలలో నూతనధోరణులను ప్రారంభించగలదని పాకిస్తాన్ పభుత్వం కృతనిశ్చయంతోను, ఆశతోను ఉన్నదని అయన అన్నారు.

ఆ విధంగా సమస్యలన్నీ పరిష్కారమయ్యే వరకు ఉభయ దేశాలు తమ తమ వాదాలకు హక్కులకు భంగం రానిరీతిలో 1971 డిసెంబరి 17 వ తేదీ నాటి పోరాట విరమణ రేఖను ఉభయ దేశాలు గౌరవించాలన్నారు. గత 24 సంవత్సరాలలోను కాశ్మీర్‌పై పాకిస్తాన్ వైఖరి ఏ మాత్రం మారలేదని పెబిసైట్ ద్వారానే ఆ రాష్ట్ర ప్రజల భవితవ్యం నిర్ణయం కావాలని రాయ్ అన్నారు.

అసెంబ్లీలో నిన్న సాధారణ చర్చ పూర్తయిన అనంతరం పాకిస్తాన్ ప్రతినిధి పనంగించారు బల్గా ఫిలిప్పీన్స్ దేశాల ప్రతినిధులు కూడా నిన్న పనంగించారు. భారత-పాకిస్తాన్ దేశాలు సిమ్లా ఒప్పందం కుదుర్చుకోవడాన్ని యీ ఇరు దేశాలు పశంసించాయి. భారత-ఉప ఖండంలో శాంతిపొదనకు యీ ఒప్పందం దోహదకారి కాగలదని వారు ఆశాభావం ప్రకటించారు. బంగ్లాదేశ్‌కు ఐక్యరాజ్య సమితిలో ప్రవేశమివ్వాలని ఫిలిప్పీన్స్ ప్రతినిధి గట్టిగా వాదించారు.

జెనీవా ఒప్పందాన్ని ఉల్లంఘించి భారత దేశం యుద్ధఖైదీలను నిర్బంధంలో ఉంచినందువల్లనే జిటిపల యుద్ధ ఖైదీల శిబిరంలో సంఘటన జరిగినదని, యుద్ధఖైదీల విడుదలకు బంగ్లాదేశ్ అంగీకరించాలనే వాదం కూడా జెనీవా ఒప్పందానికి విరుద్ధమేనని పాకిస్తాన్ ప్రతినిధి అన్నారు.

పాకిస్తాన్ బంగ్లాదేశ్‌ను గుర్తించే కాని చర్చలు జరుపబోమని భారత అధికారులు మంకుపట్టు పడుతున్నారని. గౌరవప్రదమైన ఒప్పందం కుదుర్చుకోవడానికి పాకిస్తాన్ ఇష్టపడినా వారు ముందుకు రావడం లేదని అయన అన్నారు.

భద్రతా మండలి డిసెంబర్ 21 వ తేదీన ఆమోదించిన తీర్మానాన్ని అమలు చేయక పోవడం ద్వారాను, పైనపేర్కొన్న చర్చలద్వారాను, బంగ్లాదేశ్ అంతర్జాతీయ బాధ్యతలు నిర్వహించలేక పోయినదని, సమితి నియమాలను కూడా ఉల్లంఘించినదని అందువల్ల సమితి సభ్యత్వానికి అర్హత కోల్పోయినదని అయనవాదించారు. బంగ్లాదేశ్‌ను ఇతర దేశాలు గుర్తించడానికి పాకిస్తాన్ గుర్తించడానికి తేడా ఉన్నదని బంగ్లాదేశ్ పాకిస్తాన్‌లో కొంతకాలం క్రిందట వరకు అంతర్భాగం కాబట్టి ఇందులో కొన్ని ముఖ్యమైన సమస్యలు నూతనాలు ఉన్నాయని అయన అన్నారు. అందువల్లనే బంగ్లాదేశ్ పాకిస్తాన్ మధ్య చర్చలు జరిగి సమస్యలు పరిష్కారం కావాలని అనంతరం బంగ్లాదేశ్ గుర్తింపు, అసెంబ్లీలో బంగ్లాదేశ్ ప్రవేశం సుగం కాగలదని అయన అన్నారు.

పరిశీలకుల వ్యాఖ్య

జనరల్ అసెంబ్లీలో నిన్న పాకిస్తాన్ మంత్రి రాజాతిదిప్‌రాయ్ చేసిన ప్రసంగంలో కొత్త పదాలు సున్నితంగా సరళంగా ఉన్నప్పటికీకొంత వివాదాత్మకంగా ఉండటం పరిశీలకులను ఆశ్చర్య పరచినది.

భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ తమ ప్రసంగంలో వివాదాంశాల ప్రస్తావనరాకుండా జాగ్రత్త వహించగా పాకిస్తాన్ ప్రతినిధి సిమ్లా ఒప్పందానికి కొన్ని భాష్యాలు చెప్పడానికై జనరల్ అసెంబ్లీలో ప్రయత్నించారు. సేనల ఉపసంహరణ అధీన రేఖ గుర్తింపు వంటి అంశాలను ఉద్దేశపూర్వకంగా ప్రస్తావించారు.

అధీన రేఖ గుర్తింపు పని రాబోవరకు పూర్తయి పరస్పర చర్చలద్వారా సమస్యల పరిష్కారానికి ఇండియా కృషి చేస్తుందిగా పాకిస్తాన్ యీవిధంగా ఎందుకు చేసినదో అర్థంకాక పరిశీలకులు కొంత తికమక పడుతున్నారు.

రెల్వే వ్యాగన్లనుండి సరకు అపహరిస్తున్న మాజీ నేరస్తుల ముఠా

(ఆంధ్రభూమి విలేకరి)

సికిందరాబాద్, అక్టోబర్ 10

రైల్వే వ్యాగన్లను లద్దులుగొట్టి సరకులు అపహరించే ఒక మాజీ నేరస్తుల ముఠాను రైల్వే రక్షక దళానికి చెందిన సబ్ ఇనస్పెక్టర్ శ్రీఖాజాబ్ మరి ఇద్దరు సబ్ ఇనస్పెక్టర్లు రమేష్ అది నారాయణ్, రామన్ నాయక్‌ల సహాయంతో తన గొన్నారు.

సికిందరాబాద్ రెల్వేయార్డ్‌లో అనేక వాగన్లను లద్దులగొట్టి విరు ఎలక్ట్రికల్ బల్బులు, సైకిల్ టైర్లు ట్యూబులు మున్నగు సరకులను అపహరించారు.

